10 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్‌రైతు

"Zamin Ryot" Nellore.
(A National Kisan Weekly)

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 12 | శుక్రవారము : నెల్లూరు : 16—5—41 | సంచిక 20

## నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు.

### ప్రెసిడెంటు నోటీసు

ప్రభుత్వం జిల్లాబోర్డు ప్రెసిడెంటుకు యిచ్చిన నోటీసుమీద ప్రెసిడెంటు పంపిన సంజాయిషీతో తృప్తిపడి తదనంతరం చర్యలు ఉపసంహరించు కొన్నట్లు ఊటీవార్త.

*

### ఓ|లేటి ఆ॥ నా॥ శెట్టి అస్తమయం

కనిగిరి తాలూకా మొగళ్లూరు వాస్తవ్యుడు ఓలేటి ఆదినారాయణశెట్టిగారు గార్లపేటలో గత 4 తేదీ చనిపోయినారట.

గత ఉత్తరజిల్లాబోర్డు కాంగ్రెస్ ఎలక్షనులో ఆతని సేవ అనన్యము. అతనసేవ్వాడే లేకపోతే ఆకోటమనకు చిక్కేదేకాదు.

*

### రేబాలచందా

రేబాల చిన్నపంతులు ముస్లింలీగుకుయిచ్చిన చందా అబ్దుల్‌సలాంగారి ప్రీత్యర్థం యిచ్చిందే నట.

కాని ఆపేరుతో యివ్వకుండా డాక్టరుగారికి పారితోషికంగాదు 1116 లు యిస్తే ఎవరొద్దంటారు. ఈసమాధానంతో ఎవరూ తృప్తిపడరండీ రెడ్డిగారూ!

*

### యామాల శెట్టిబావి

ఈ బావివద్ద స్త్రీ మొక్కటుంది. ఇది శిథిలమై బావిలో యున్నది ఆమెంబాకీ ధానం మాకిరి. ఆర్య వైశ్యులు జిలాదకి రూపాయ తేన కొంటే వేమల శెట్టిగారిస్మారకం నిలబెట్టినట్లు. ఈస్త్రీకి సంబంధించి బజారులో కొంతవారి ప్రక్కన ఒక కొట్టుకుంది. దానిబాడుగ ఏకైంకర్యం క్రింద గుడికాయిస్తావా పొతున్నరో? కన్యకా పరమేశ్వరి దేవాలయం. వారైనా యీస్త్రీ పునరుద్ధారణకు పూనుకోరాదా?

*

### భాక్సారుల రాక

14 తేది రాత్రి బజారులో దొంగిసది పత్రాంచ హాగినం హరికథపద్ధ యామినీ భారం, భుజంమీద పాతతో, ఒక భాక్సారు యువకుడు ప్రత్యక్ష మైనాడు. ఇదే యిక్కడ వీరి ప్రథమదర్శనం. విచారించగా వీరు యిద్దరువచ్చియున్నారనిన్నీ, 14 రాత్రి జరిగిన మహమ్మదీయులసభలో ఉపన్యసించారని ఇంద్రగంటి అంటున్నాడు. ఈవ్యాధి యిక్కడకుగూడా ప్రాకకుండా ఏమిటి?

*

### కావలి చీట్లాట

ఈమధ్య పెండ్లిండ్లు, డిన్నరు మున్నగు సమావేశాల్లో చీట్లాటలు బలమైనవి. మనిలఫ్ కంటే తక్కువ గెలుపుపోడులుగాదు. దీనితో కొందరికి ధరింపరాని మొత్తాలు పోవడంగూడా వింటున్నాము. డబ్బుపెట్టి చీట్లాడేపద్ధతిని గర్హించడం మంచిది.

కావలిలో గత 4 తేది జరిగిన డిన్నరును పురస్కరించుకొని 3 తేదినుండి 6 తేదిదాకా అధికారులు, అనధికారులు కలిపి (పోకర్ - ఇది మని ఆఫ్ కంటె ప్రమాదమైంది) సాగించారనీ, మా నెల్లూరురెడ్డిలాయరు మొదటిదినం రు 50 లు గెలుచుకొని తిరుగా ఆటకు వచ్చాడనీ, కావలి వకీలొకాయన ప్రథమదినం రు 110 లు, రెండోదినం రు 48 లు ఓడాడనీ, మూడోదినం యీ బృందం పిలవనంపగా మొహం తప్పించాడనీ వర్తమానం. ఈజూదం ఆడుతుంటే నిషేధించాలసిన పెద్దలే యీ ధర్మకార్యానికి పూనుకోవడం విచారకరం. మా లెకొండారెడ్డిగారూ! యిది జూదంక్రిందకొస్తుందో? రాదో? కొంచెం న్యాయచట్టం తిరగేసిచెప్తారా?

*

### దిక్కులేనిపతులు

జూబిలీఅనువతికి తూర్పున దిక్కులేని పతులు 40, 50 కుటుంబాలవారు కాపురాలున్నారు. ఈపతులను అక్కడనుండి ఉదరిలేరవడానికి మునిసిపల్ కౌన్సిలర్లు కొంతపత్తిడి సాగిస్తున్నారు. రక్కన దిక్కులేనివారికి గూడా ఇంత నీడజూపవలసిన మున్సిపాలిటీవారు వీళ్లనుగూడా లేవదీయ ప్రయత్నించడం అక్రమం. ఇంతటనైనా వారిజోలికిపోకుందురని మున్సిపాలిటీవారికి మా సూచన.

*

### శ్రీహరికోట డాక్టరు

పిరనిగూర్చి గత జమీన్‌రైతులో ప్రకటించినవార్త లబద్ధమనియు, చేతిలోగడ్డలేచినఆమెకు ఆపరేషన్ చేసి కట్టుకడుతున్నా డనియు; కండ్లకలకలోకి చీటయింట్లో ఉన్నది తెప్పాలంటే యిల్లుదగ్గరగా ఉన్నందునను, అదిగాక అంతకుముందు ఏమిమందున్వాసినది తెలియుటకుగూడా ఆచీటి తెమ్మన్నాడనియు సమాధాన మొకటి మరొకరి పేరుతో వచ్చింది (పేరు తెలియదేను)- ఇందులో నిజానిజాలు స్థానిక పెద్దలు గ్రహించి తెలుపుటఅవసరం — ఇందును బోర్డుమెంబరు వెంకటరెడ్డిగారు ఏమంటాడో?

*

### చంద్రశేఖరంగారి వినోదప్రదర్శనాలు

చంద్రశేఖరంగారి ఈ వినోదప్రదర్శనాలు 4 వ తేదీ సాయంత్రం జరిగినవి. దొంగనాటకం మాత్రం చాలా బాగున్నది. జమానీ, జమానీ భార్య, దొంగ వీర్లమున్సి మాత్రం ప్రశంసాపాత్రులు.

*

### పబ్లిక్ ప్రాసిక్యూటరు కొట్టాడా?

మా లెకొండారెడ్డిగారి మాజీడ్రైవరు ఆర్. లాల్ సింగ్ తనకు రావలసినజీతం గట్టిగాఅడిగితే కొట్లో త్రోసి రెడ్డిగారు కొట్టినాడు అని కలెక్టరుగారికి పిటిషను పెట్టాడు.

———

### ఈతచెట్టు వింత

సిద్ధపటము తాలూకు ఒంటిమిట్టసమీపమున నున్న గొల్లపల్లెగ్రామమునందు, ఒక సంసారి గృహమందు దొడ్డిలో ఈతచెట్టుకలదు. ఆనీపుమారు 15 దినములనుండియు, పగటివేళ నేలపైకివంగి మట్టభూమి పైపడునట్లుగా వంగియుండును. సాయంకాలమగునరికి లేచి యధాపూర్వముగా నిలిచియుండును. ఇట్లు ప్రతిదినము జరుగుచున్నది దాపునుండు వారందరు వింతగా జూచుచున్నారు.

———

### కావలి ఋణపరిష్కార బోర్డు

#### కనుమళ్ల సుబ్బరామయ్యగారి సభ్యత్వానికి ఉద్వాసన.

సత్యాగ్రహి డాక్టర్ కనుమళ్ల సుబ్బరామయ్యగారు ఇండియా డిఫెన్సుఆక్టుప్రకారం శిక్షింపబడ్డారు గనుక సభ్యత్వము గోల్పోయినాడని ప్రభుత్వము నోటీసిచ్చింది.

4 మీటింగులకు వరుసగా హాజరుకాకపోతే సభ్యత్వంపోతుందిగాని ఇతరవిధంగాపోదు. కాని సుబ్బరామయ్యగారు మధ్యలో 2 మీటింగులకు మాత్రమే హాజరుకాలేదు. ఎట్లా మెంబరుషిప్ పోతుందయ్యా ప్రభుత్వ డిస్ట్రిక్టుసెక్రటరి శివశంకరంగారూ! ——

—ఒ. వి.

### యం. యస్. యం.

#### రైల్వేపనివారలసంఘం.

పై సంఘం 15 వ వార్షికోత్సవం జూన్ నెల 15 తేదీ ఆదివారం బెజవాడలో కామ్రేడ్ ఆర్. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతక్రింద జరుగును. కావున రైల్వేరువిచ్చేసి మహాసభను జయప్రదంగా జరుగునట్లుచూడ ప్రార్థించుచున్నాము.

—కార్యదర్శి.


## మూలవ్యాధులు,

## భగందరాలకు స్పెషలిస్టు

అన్నివిధాలైన మూలవ్యాధులు (మలలు), అన్నిరకాలైన భగందరాలు (లూటీలు), ఆపరేషను లేకనే శాశ్వతంగా కుదర్చబడును.

పైవ్యాధులకునేను మూడుతరాలుగా వైద్యం చేస్తున్నాము. మాతాతల పూర్వానుభవం, మాతండ్రిగారి 60 సం॥ల అనుభవం, నా 20 సం॥ల అనుభవంతో యీ వైద్యంలో ఆరితేరినాము.

సర్టిఫికేటు:

"నేను యీడాక్టరువల్ల మూలవ్యాధి చికిత్స చేయించుకొన్నాను. పూర్తిగా నెమ్మది అయినది. ఆపరేషనుకంటే యిదే సులువుగావుంది"

—రామానాయుడు,
ఎడిటరు, జమీన్‌రైతు.

నా అడ్రసు: —ధనంజయనాయుడు,
పెద్దపోస్టాఫీసు ప్రక్క, 118 శిఖరముపాటివీధి, నెల్లూరు.




సంవత్సరాల పర్యంతంగా ఇరాక్ రష్యాలమధ్య టర్కీ ద్వారా జరుగుతుండిన రాయబారాల ఫలితంగా యిన్నాళ్లకు ఇరాకు రష్యా దేశము గుర్తించినట్లు రష్యా ప్రభుత్వము ప్రకటించింది. రష్యా ఇరాకులమధ్య మైత్రికలిగించి రష్యావారి తనమట్టు ప్రక్కలనుండే ఇరాక్, సిరియా, యూజిప్టులవారి సహాయం అపేక్షించాము గాని, ఫలితం లేకపోయింది. జర్మని ఇరాకుకు సహాయం సమయానికి పంపజాలకపోయింది కారణం టర్కీ వ్యవహార పరిష్కారం కానందునని ఊహించాలి.

టర్కీనుండి జర్మనీకి వెళ్లిన జర్మను రాయబారి మూడునాళ్లు బెర్లినునగరములోగడిపి తిరిగా అంకారా చేరినాడు. హిట్లరు తుది సందేశమును టర్కీకి వీరిద్వారా పంపించినట్లూహించబడుతూవుంది. సమరమో సామరస్యమో తేలో మాలో తేలిపోతుంది.

*

జర్మనుసైన్యాలు గ్రీసు, యుగోస్లేవియాల నుండి మరలిపోతున్నాయి. శాంతిని కాపాడడానికిగా ఇటలీయను సైన్యాలు ఇక్కడ నిలిపి వుంచబడుతున్నాయి.

*

## ఫ్రాన్సు అవస్థ

సిరియా ప్రాంత్యములద్వారా తన సైన్యాలను సిరియాలోకి గొనిపోవడానికిన్ని, ఫ్రాన్సునావలను, వ్యాపారపు నావలను తనకు అధీనము చేయడానికిన్ని, చెడిపోయిన యుద్ధనావలను రిపేరు చేయడానికనీ, జర్మను టాంకులమీద కవరులు వేయడానికి విచీప్రభుత్వము అంగీకరించాలని వుంటుందని హిట్లరు నొక్కుతూ వున్నాడు. జర్మనీకి విచీప్రభుత్వము వారొసగవలసిన యుద్ధ ప్రభుత్వాల, వగైరాలలో నాటికి 25 వ వంతు తగ్గించడానికి జర్మనీప్రభుత్వము అంగీకరించింది. ఫ్రెంచి విదేశమంత్రి అడ్మిరల్ డార్లాన్ జర్మను షరతులను అంగీకరించినట్లు తెలుస్తూవుంది.

*

## స్పెయిను

స్పెయినుప్రభుత్వం జర్మనీదండయాత్రకు తగు రీతిని తయారౌతూవుంది. స్పెయిను రాష్ట్రములందంతా ఫ్రాంకో సేనానికి ఆప్తులైనవారిని గవర్నరులుగా నియమించివేశాడు. మాడ్రిడ్ గవర్నరుగా వుండిన గత స్పెయినురాజు కుమారుని డిస్మిస్ చేసినారు. జర్మను సైన్యాలు యాత్రికుల రూపంగా, వ్యాపారస్థులవలె, అనేక మారువేషాలతో స్పెయినును నింపివేశారు. ఇంతేగాకుండా జిబ్రాల్టరును స్పెయిను తనప్రదేశమని, తెలుపుతూ, ఫ్రాంకో ఆక్రమించుకోవలె నంటాడు, జర్మనీసైన్యాలు ఫ్రాంకోకు మద్దత్తుగా వుంటాయని తెలపబడుతూవున్నది. జిబ్రాల్టరు మీదకిన్ని, మాల్టా మీదకిన్ని ఒకేసారి దాడిచేస్తారని ఊహిస్తున్నారు.

మూడవ కాలువమీద జర్మనీ దండయాత్రలు సాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నవి. అలెగ్జాండ్రియా, క్రీట్, మాల్టాలను జర్మనులు పోవరుముకుంటూ తమసైన్యాలను సిరియా మార్గంగా ఇరాకులోనికి పంపవలసివుంటుంది. ఇది అంత సులభసాధ్యంగా అయ్యేపనిగాదు. గనుక నే రష్యా ప్రభుత్వానికిన్ని ఇరాకుకున్ను మధ్య రాయబారాలు ఫలించవనికాబోలు.

ఇటలీ గ్రీసు అల్బేనియాలను ఆక్రమించినట్లు జపాను చీనాను దిగమింగడం అక్షరాజ్యాల యెత్తులలోనొకటి. జపాను క్రమంగా చీనా దేశాన్ని దిగమింగుతూవుంది. రష్యా, జపాను దేశాలమధ్య జరిగిన సంధిఫలితంగా తూర్పురష్యాలో నిలువచేసియుండిన సేనలు ఖాళీచేయబడినవి. జపానుసైన్యాలు సామ్యరాష్ట్రములో విజయపరంపరలు బడయుచూవున్నవి. చంక్లింగ్ మీద బాంబులుపడినా, బర్మారోడ్డు మూతబడకున్న తనకు సహాయము పంపుతుంటే జపానును తాను అరికట్టగలనని ఛంగ్ కై షేక్ చెప్పినాడు. కాని జపాన్ చీనా ముందుకుపోకున్నదని ఒప్పుకోవాలె. అమెరికా యుద్ధములోదిగక సందియుండుట కిదికూడా ఒక కారణమంటారు.

*

## అమెరికా

అమెరికా తప్పక యుద్ధములో దిగుతుందని రాజకీయవాదులు ప్రతిదినమూ ప్రకటనలు చేస్తున్నారు. యుద్ధములో ప్రవేశించినా, అమెరికా బ్రిటనుకిచ్చే సహాయంకూడా ఇవ్వజాలదేమోనని కొందరిభయము. అమెరికాలోని ఆటోమొబైల్ ఫ్యాక్టరీలలోని పనివాండ్రు తాము సమ్మెలు ప్రారంభించబడునట్లు వార్తలు వస్తూవున్నవి. స్టిమ్సను కార్యదర్శి గారిచ్చిన ప్రకటన వలన, దక్షిణఅమెరికాలోని చిలీలు పరిసరరాష్ట్రములు, మెక్సికోలందు జర్మనులకు పలుకుబడి యెక్కువగా గన్పడుతూవుంది. అమెరికా వారు ఇంగ్లండుకిచ్చే సహాయములో సగభాగము సముద్రములోపోతూవున్నట్లు తెలుస్తూవుంది. అమెరికా వినాశనకరము, కొల్లబడి పోతున్నాయని, తమ నౌకాబలమే అయిపోవునని తెలుస్తూవుంది. ఇంగ్లండు సముద్ర బలమును ముందుగానుంచుకొని తాము రంగానికి దిగకుంటే ఇంగ్లండు ఓడిపోతుందని, ఇంగ్లండు ఓడరేవులు, కర్మాగారాలు జర్మనుల వశమైతే అప్పుడు తమగతి అధోగతికాగలదని అమెరికా ఊహిస్తూవుంది. ముందుపోలేమూ, వెనుకకు పోలేనోయిగావుంది అమెరికావారిస్థితి. శత్రువులు గేటులోకివచ్చిన ప్పుడు కర్తవ్యమును ఆలోచించుటకు అవకాశముండదు. రంగానికి సరిక్రమం విడువలేము.

*

## లండన్ పై దాడులు

లండన్ నగరంమీద జర్మనులదాడులు తిరిగా యీవారంలో ఘోరరూపం దాల్చుతూవున్నవి. సుప్రసిద్ధ భవనాలుకొన్ని కూలిపోయినవి. పార్లమెంటు భవనాలు రూపంలేకుండా పోయినవి. వెస్టుమినిస్టరు అబేకెల్లాలుతిన్నవి. ప్రపంచ ఖ్యాతిగన్న బిగ్ బెన్ గడియారానికికూడా దెబ్బలుతగిలినవి. లోకములో తమనుపోలినవి లేని అమూల్యవస్తువు లన్నింటినీకూర్చి కట్టిన బ్రిటిషు మ్యూజియము రిమానములకు గురియయింది. ఇద్దరు మేయరులు ఒకదినము గాయపడినారు. ఎంతఆస్తి నష్టమో, ఎందరి ప్రాణాలు పోతున్నవో, లెక్క వేయడానికికూడా అధికారులకు తగినవ్యవధి లేదు. చెడిపోవు నిర్మాణములకుగాని, చనిపోవు జనులకుగాని, మునిగిపోవు ఆస్తులకుగాని, లక్ష్యపెట్టక, బ్రిటను శత్రుధాటికి నిలబడి పోరాడడం నిజంగా యెనయస్తుతించదగు!

కాని ఈపరిస్థితుల్లో ఇండియాను స్వాతంత్ర్య వాగ్దానంచేసి సఖ్యంగా వినియోగ పెట్టుకుంటే ఎన్ని జర్మనీలైనా బ్రిటన్ను చెనకు లేవని ఈనాటికైనా ఇంగ్లండు రాజకీయతత్వవేత్తలు గ్రహించడం అవసరం.

———

## గుండాలమ్మపాలెం రోడ్డు

కోవూరుతాలూకా గుండాలమ్మపాలెం మొదలైన గోడుచేసేందుకుగాను మావూరునుండి జిల్లాబోర్డువారికి కొంతసొమ్ము చెల్లించియున్నాము. రెండుమాసాలైనను యింకారోడ్డుచేసే గోడ కనపడలేదు. చినుకులు పడబోతున్నవి. ఇంకా కాలయాపనచేస్తే మేము చెల్లించిన నిధులు నీరుగారుతాయి. కాబట్టి ప్రెసిడెంటుగారు ఆలస్యం చెయ్యకుండాలాగే పనిచెయ్యకేయిస్తే ధన్యులం. లేకుంటే— —అప్పారెడ్డి.

*

## గ్రామపాలకుల మహాసభ

వెంకటగిరిఎస్టేటు సూళ్లూరుపేట తాలూకా గ్రామపాలకుల మహాసభ ఈనెల 20 వ తేదీ శ్రీ ఉన్నవ బసవేశ్వరరావుగారి అధ్యక్షతన సమావేశమౌను కావున తాలూకా గ్రామాధికారులందరు రాప్రార్థన. —వి. పి.

*

## కలరా

3-5-41 వ తేదీతో అంత్యమయ్యే వారంలో నెల్లూరుజిల్లాలో కలరాలేదు.


విడుదల — త్వరలో

ఆశ, స్వార్థం — యీ రెండే మానవుడిలో మనుష్యత్వాన్ని నశింపచేసి పశుప్రాయునిగా చేసేస్తాయి - అప్పుడా జీవికి విచక్షణజ్ఞానం నశిస్తుంది; కుటిలభావాలు బుఱ్ఱనాక్రమిస్తాయి - కుంతలదేశ మహామంత్రి కుంభాన నుడు యీరెంటి లోబడిపోయాడు - అతని కుతంత్రాలు ఎల్లాపుట్టి, పెరిగి, అంత్యమవుతాయో చూపే

బ్రహ్మాండమైన చారిత్రకచిత్రం

చంద్రహాస

—వాణీవారి సృష్టి

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
నమ్మకమగు బంగారు, వెండి
నగల వర్తకులు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా
తయారు చేయబడియున్నవి. లేనివి
ఆర్డరుయిస్తే వెంటనేచేసియివ్వబడును.

డాక్టరు. కె. వి. నాయుడుగారి
పవనామృతం (Regd.)
కన్ను, మూతి వంకరబోవుట, మాటకొతుకుగా నుండుట, కాలు, చెయ్యి పడిపోవుట, వడుము క్రిందిభాగము చచ్చుపడుట మున్నగువాతవ్యాధులను గ్యారంటీగా నివారణచేయును.
వారం మందు వెల రు 5-0-0.
డాక్టర్. కె. వెంకయ్య నాయుడు,
శిఖరంవారివీధి, నెల్లూరు.

డాక్టర్ సి. ఎ. కె. చార్య

పల్లు స్పెషలిష్టు
బృందావనం,
నెల్లూరు.
ఆంధ్రదేశమునందు వాడినిపరీక్షించి, సాధ్యాసాధ్యముల నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.
కన్సల్ టేషన్ ఫీజు రు 1-0-0
బవుర్లో ఇంటికివచ్చుటకు 2-0-0
గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.


అత్యుత్తమమైన
రంగూన్
వజ్రములకు
నవనాగరిక ఆభరణములకు, రజిత గృహోపకరణములకు
నమ్మకమైన స్థలము
"శేట్. బాబులాల్ జవాన్ మల్ అండు కో"
మీ విశ్వాసములకు పాత్రులైన
నగల వర్తకులు.
"జయలక్ష్మి విలాస్"
చిన్న బజారు, (BJN) నెల్లూరు.
ఎనామిల్ కలరు వేయబడిన, బంగారు గాజులు, ఉంగరములు
వెండి పట్టి-గొల్సు రకములు
తయారు చేయించువారు
వివిధ డిజైనుల, వెండి పట్టె గొల్సు రకములకు మొత్త విక్రయ దారులు

కుష్ఠు బొల్లి : వగైరా
కుష్ఠు, బొల్లి, మేహపుచ్చలు, తెగ, సవాయి, వ్యాధులకు గ్యారంటీ చికిత్స చేటలాగు ఉచితం
బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు
జి.వి. రెడ్డి, గోపాలపురం. తూ॥ గో॥ జిల్లా

డాక్టరు గిరిగారి
అమృత సాలామిశ్రీ
దేశీయ ఔషధములలో నపుంసకత్వమును నిర్మూలించునట్టిది యిదియొక్కటియే. శరీరమును ధాతుపుష్టపరచి చక్కని కండర పుష్టిని గలుగచేసి మనోశక్తిని పెంపొందింపచేసి, సర్వవిధములైన వాతరోగములను పోగొట్టి, నరములకు బలుత్వమును ఇచ్చుటయేగాక రసాయనముగ పనిచేయును. దీనిని ఇంద్రియస్ఖలనము మొదలుగాగల దుర్బలమును గలిగించెడి వ్యాధులను గలవారందరు నుపయోగించవచ్చును. యిది యింద్రియమును గట్టిపరచుటలో ప్రఖ్యాతివహించియున్నది. యిది రక్తమును శుద్ధిపరచునట్టి గుణమును పొందియుండుటచే, కుష్టు, క్షయ, శూలలు, అన్నివిధములైన మేహములు కొరుకు, సవాయి, వానివలన గలుగు నుండెడు ఉపద్రవములను పోనడచును. వివరములు మందుతో పంపబడును.
వెల సీసా 1కి రు. 3-0-0.
—డాక్టరు గిరిగారు
18 బాల్ ఫోర్ రోడ్డు, కీల్ పాక్, మద్రాసు.

నకలుమందులను చూచి
మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి
జెందిన దివ్యామృతము


అమృతాంజనము


తామరమందు
సకలవిధములైన చర్మ
వ్యాధులను రెండేపూతలతో
నిర్మూలము చేయును

బలవృద్ధికి
ఆనందసుధ
సమస్త వ్యాధులకు
8 ఔ॥ రు 2—8—0 లు, 4 ఔ॥ రు 1—6—0 లు.
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
బెజవాడ — (లేక) — రాజమండ్రి


డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియును, బలమును
ఆరోగ్యము నిచ్చును.

మీరు కోరిన నగలు
క్రమమైన ధరలకు
నాణ్యమైన పనితనము—
అందమైన రకములు—
ప్రతివస్తువు గ్యారంటీ—
రాధాగోపాల్ కంపెని.,
వెండి, బంగారు నగల వ్యాపారులు,
305 & 306, చిన్నబజారు,
నెల్లూరు.

50 సంవత్సరములుగా ప్రఖ్యాతి చెందిన
మదనమంజరి మాత్రలు
ధాతుపుష్టిగల బలవర్ధకము, స్వప్న స్ఖలనము, వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇది రక్తమును, వీర్యమును, అధిక పరచి దేహమునకు శక్తి ఉత్సాహం కలిగించును. వెల డబ్బీ రు 1
మదనమంజరిఫార్మసీ, చైనాబజారు మదరాసు
నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.
కావలి : ఓరియంటల్ స్టోర్సు.


సరియైన
జోశ్యము.

పండిట్ యు. యస్. కె. స్వామి, ఆస్ట్రాలజర్
ప్రొ॥ యల్. జి. ఖన్ మణి బి. ఏ. (ఆనర్సు) గణికుడు.
5 ప్రశ్నలకు 1 రు., సం॥ ఫలితాలకు 2 రు. దశకు 5 రు., జన్మజాతకం 10 రు., జన్మించిన స్థలం, తేదీ, కాలం లేదా వ్రాయుకాలం వ్రాయండి
బృహత్ జ్యోతిషనిలయం,
71 ఆగహారం, పరసువాకం, మద్రాసు.

నమ్మకమైన
నగల దుకాణం
నమ్మకము—
త్వరగా యిచ్చుట—
కొత్త రకాలు—
వీటికి ప్రసిద్ధి కెక్కిన అంగడి ఏదీ
గుండాల వెంకట సుబ్బారెడ్డి & సన్స్
చిన్నబజారు - నెల్లూరు.



ఒకసారి "వెల్కమ్" బీడీ త్రాగిచూచిన దానిసువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు.




Printer, Publisher, and Editor: N. V. Ramanayya, Zamin Ryot Power Press, 108 ... St. Nellore.